

...రా, కర్ణాటక, కేరళ,
...ల హెక్టార్లను ఆయిల్
...ర్తించింది. ఇందులో 4
...మారు లక్ష హెక్టార్లలో
...రు నుండి శ్రీకాకుళం
...నంతపురం జిల్లాలోని
...నకల్, డి.హిరెహాల్,
...డిగూడెం, నేరేడుచెర్ల,
...మిర్యాలగూడ, మోతే,
...ర్తి మండలాలు కూడా



# ...వునా రైతుకు ఆదాయం

...తక్కువ. అలాగే సాగుబడి ఖర్చు కూడా మొదటి సంవత్సరంలోనే ఎక్కువ. పంట నాల్గవ ఏట నుండి సుమారు 30 ఏళ్ల వరకూ దిగుబడి వస్తుంది. సంవత్సరంలో వారానికి ఒకసారి చొప్పున 52 సార్లు గెలల కోత పని ఉంటుంది. సంవత్సరానికి సగటున 10 గెలల దిగుబడి ఉన్న పక్షంలో ఒక చెట్టు జీవిత కాలంలో 300 నుండి 360 సార్లు గెలల కోతకు వస్తాయి.

వస్తాయి.



ఆయిల్ పామ్ పంట సాగుబడికి అతి ముఖ్యమైనవి నాణ్యమైన మొక్కలు. ఒక మొక్క ఖరీదు రూ.70. కానీ సబ్సిడీ ధరపై రూ.10 మాత్రమే చెల్లించి రైతులు మొక్క కొనుగోలు చేస్తున్నారు. ఈ సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి. ఎకరానికి 57 మొక్కలు చొప్పున నాటి, సుమారు ఎకరాకి రూ.3500 సబ్సిడిని రైతులు పొందుతున్నారు. అంతేకాకుండా మొదటి నాలుగు సంవత్సరాలకి కావాల్సిన రసాయన ఎరువును రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది.

సాగుబడిలోనే కాదు, పంటను మార్కెటింగ్ చేయటంలో కూడా రైతుకు ఏ సమస్యా లేదు, ఇదే ఆయిల్ పామ్ పంట ప్రత్యేకత. ఆయిల్ పామ్ గెలలను కోసిన వెంటనే అవి కొనుగోలు కేంద్రాలకు తరలింపబడుతాయి. అక్కడ ఏ.పి.ఆయిల్‌ఫెడ్ సంస్థకు చెందిన రవాణా కంట్రాక్టర్ వాటిని స్వీకరించి, తూకం వేసి, రైతుకు రసీదు ఇచ్చి పండ్లను ఫ్యాక్టరీకి రవాణా చేస్తారు. ఇలా రైతులు ఇచ్చే గెలలకు చెల్లించవల్సిన ధరను త్రిసభ్య కమిటి (స్పెషల్ చీఫ్

చెల్లించవల్సిన ధరను త్రిసభ్య కమిటి (స్పెషల్ చీఫ్
సెక్రటరి-టు-గవర్నమెంట్, ఆయిల్ ఫెడ్ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, సంచాలకులు, ఉద్యానవన శాఖ) నిర్ణయిస్తుంది. ఈ ధర మూడు నెలల కొకసారి సమీక్షించి మార్చబడుతుంది. అలా నిర్ణయించిన ధర ప్రకారం రైతులకు చెల్లించాల్సిన మొత్తం వారి వారి బ్యాంక్ ఎకౌంట్లకు జమ చెయబడుతుంది.

ఈ విధంగా ఎటువంటి సమస్యా లేకుండా, సంవత్సరంలో 52 సార్లు ఆయిల్ పామ్ రైతు ఖచ్చితమైన ఆదాయాన్ని పొందుతున్నారు. ఆయిల్ పామ్ చట్టం1993, ద్వారా రైతులకు అన్ని విధాలైన రక్షణ కల్పించబడుతోంది. ఇతర పంటలతో పోల్చినపుడు ఆయిల్ పామ్ పంట వల్ల గల అదనపు ఆదాయం, సౌలభ్యాలను గ్రహించి రైతులు ఈ పంటపై మక్కువ చూపుతున్నారు.

రైతులు పండించే ఆయిల్ పామ్ గెలలను ఏ.పి.ఆయిల్ ఫెడ్ వారితో కలిపి మొత్తం 11 సంస్థలు సేకరించి, ప్రోసెస్ చేస్తున్నాయి. ఆ కంపెనీలు - సికాల్ ఆయిల్ పామ్-అంపాపురం, పామ్‌టెక్ ఇండియా లిమిటెడ్-కాకినాడ, రాధిక వెజిటెబుల్ ఆయిల్స్-గరివిడి, ఫుడ్స్ ఫాట్స్ మరియు ఫెర్టిలైజర్స్-హైదరాబాద్, నవభారత్ అగ్రో ప్రోడక్స్-జంగారెడ్డిగూడెం, రుచి సోయా ఇండస్ట్రీస్ లిమిటెడ్-కాకినాడ, లక్ష్మీ బాలాజీ ఆయిల్స్-పార్వతిపురం, అగ్రికో ఆపరేటివ్ కార్పొరేషన్-విశాఖపట్నం, శ్రీ శ్రీనివాస ఎంటర్ ప్రైజస్-గొల్లపల్లి, సింహపురి అగ్రో ప్రొడక్ట్స్ లిమిటెడ్-నెల్లూరు.

**- డాక్టర్ టి. రాధ,** ఐ.ఎ.ఎస్.




...తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలో సుమారు 8 లక్ష...
పామ్ పంట సాగుకు అనువైనదిగా కేంద్ర ప్రభుత్వం గు...
లక్షల హెక్టార్లు మన రాష్ట్రంలో ఉండగా ఇప్పటికే సు...
ఆయిల్ పామ్ పంట సాగు చేయబడుతోంది. నెల్లూ...
వరకు ఉన్న కోస్తా జిల్లాల్లోనే కాకుండా, ఈ మధ్య అ...
ఉరవకొండ, బొమ్మనహాళ్, కనెకల్, బెలుగుప్ప, విడ...
కళ్యాణదుర్గం మండలాలు నల్గొండ జిల్లాలోని కొదాడ, న...
పెన్‌పహడ్, అనుముల, మేళ్లచెర్వు, హుజూర్‌నగర్, ...
వేములపల్లి, మునగాల, త్రిపురవరం, నిడమానూరు, తి...
ఆయిల్ పామ్ పంటకు అనువైనవిగా గుర్తింపబడ్డాయి.

# ఏడాది పొడ...

సాధారణంగా ఏ పంటకైనా ఖరీఫ్, రబీ అనే రెండు సీజన్లు ఉంటాయి. ఆ రెండు సీజన్లలోనే రైతుకు ఆదాయం లభిస్తుంది. కానీ ఆయిల్ పామ్ పంట ప్రత్యేకత ఏమిటంటే, సంవత్సరంలోని ప్రతీ వారానికీ ఒకసారి అంటే సంవత్సరంలో 52 సార్లు కోతకు వస్తుంది. అంటే సంవత్సరానికి 52 సార్లు రైతుకు ఆదాయం వస్తుంది. ఆయిల్ పామ్ పంట మొక్కలు ఎక్కువ శాతం కొస్టారికా దేశం నుండి దిగుమతి

ఎక్కువ శాతం కొస్టారికా దేశం నుండి దిగుమతి
చేసుకోబడుతున్నాయి.

మన రాష్ట్రంలో ఆయిల్ పామ్ పంటసాగు 1989 సంవత్సరంలో మొదలయ్యింది. అప్పటి నుండి 2008 వరకూ ఆయిల్ ఫెడ్ వారు సుమారు 13,50,000 మొక్కలు దిగుమతి చేసుకోగా కేవలం 2008 సంవత్సరంలోనే 7 లక్షల మొక్కలు దిగుమతి చేసుకోవటానికి అనుమతి లభించింది. అదేవిధంగా 1992 నుండి ఇప్పటి వరకూ ఆయిల్ ఫెడ్ పరిధిలో పంట విస్తీర్ణం 8200 హెక్టారులు పెరగగా, కేవలం 2008 సంవత్సరంలోనే 4500 హెక్టారుల విస్తీర్ణం పెరగగలదని డిమాండ్ సర్వేని బట్టి తేలింది. ఈ పెరుగుదలకి కారణం ఆయిల్ పామ్ గెలల ధరలలో గణనీయమైన అభివృద్ధి.

గతంలో ఒక టన్ను ఆయిల్ పామ్ ధర రూ.3800 నుండి రూ.4200 మధ్య ఉండగా, 2007, 2008 కి ఈ ధర టన్నుకి రూ.4165 నుండి రూ.5381 కి పెరిగింది. అలాగే దిగుబడి విషయానికి వస్తే 4 సంవత్సరాల వయస్సు గల చెట్టు సంవత్సరానికి ఎకరానికి 4 టన్నుల దిగుబడి నివ్వగా, 5వ సంవత్సరంలో ఎకరానికి 6 టన్నులు, 6వ సంవత్సరంలో ఎకరానికి 8 టన్నులు, 10వ సంవత్సరంలో ఎకరానికి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ దిగుబడి వస్తుంది. రైతుల అంచనా ప్రకారం ఖర్చులు అన్నీ పోగా, ఒక ఎకరానికి సంవత్సర నికరలాభం రూ.20,000 నుండి రూ. 50,000 వరకూ ఉంటుంది.

ఈ పంట సాగుబడిలో కూలీల అవసరం చాలా...